**కథానిక:**

# చేసిన పాపం

శ్రీ మంత్రిప్రగడ వెంకటరమణ

"ఇదుగో షావుకారూ, మర్యాదగా చెప్తున్నా, నా మాటిను. ఇదుగో నీ సొమ్ము. నా సరుకిచ్చెయి." అన్నాడు, అచ్చెన్న పొంగుతున్న ఆవేశాన్ని అదుముకుంటూ.

"ఏమిటోయ్ నీగోల! నీక్కాదూ చెప్తా ఏసరుకు? అవతలకు పోతావా? బుద్ధి చెప్పాలా?

"ఐతే ఇక మాటల్తో కుదరదన్నమాట"

"చూస్తా వేరా పోతన్నా?" అన్నాడు కళ్ళెర్రజేస్తూ తన బంట్రోత్తో.

అసలే కోపంతో మండిపడుతూన్న అచ్చెన్న, సాహుకారుమాట వినడం తడవుగా, ఉరికిపడ్డాడు కొట్లోకి. షాహుకారు ముందున్న బంగారాన్ని కొస్తా చేజిక్కించుకున్న అచ్చెన్న పారిపోదామనుకున్నాడు. కాని క్షణంలో పోలీసుల చేతిలో అచ్చెన్న ఖైదీ అయ్యాడు.

సూర్యాస్తమానం కావచ్చింది. ఖైదీలంతా భోజనాలు ముగించుకుని, పక్షుల్లా గూళ్ళల్లో చేరుకుంటున్నారు. అచ్చెన్నకు మాత్రం భోజనం సహించలేదు. గదిలోకి ప్రవేశించాడు. ఎందుకో ఆందోళన ప్రారంభమయింది. అంతవరకూ పహారా ఇచ్చినవారు డ్రెస్సులు మార్చుకుని ఇళ్లకు పోతున్నారు. క్రొత్తగా డ్యూటీకి వచ్చినవారు దుస్తులు ధరించుకున్నారు. అప్పుడే 8 ది కొట్టారు. అంతా నిశ్శబ్దంగా ఉంది. క్రమంగా ఖైదీలంతా నిద్రా దేవతకు వశులై విశ్రమించుతున్నారు. ఒకటి తరువాత ఒకటి గంటలు గడచిపోతున్నాయి. అచ్చెన్నకు మాత్రం నిద్ర పట్టలేదు. అతని మనోసాగరంలో ఆలోచన తరంగాలు చెలరేగిపోయాయి. ఆ గదిలో ఇంకా ఖైదీలున్నారు. కాని అంతా నిద్రాదేవత ఒడిలో సుఖంగా విశ్రమించుతూ, ఈ ప్రపంచాన్నే మరచిపోయారు. రాత్రి సుమారు పన్నెండయింది. ఇంతలో మరో ఖైదీ లేచి ప్రక్కనున్న మట్టి మూకుడులో మూత్రవిసర్జన చేస్తున్నాడు. అదిచూచి "ఛీ, ఛీ అదేటయ్యా ఆ పని" అన్నాడు అచ్చెన్న. అచ్చెన్న అమాయకత్వానికి చాల జాలి కలిగిందతనికి.

"ఇంకా నిద్రపోలేదేం? ఇంతరాత్రయింది?"

అచ్చెన్నకు ఆ మాటే వినబడినట్లు లేదు. అతడు మళ్ళీ తన ఆలోచన్లో మునిగిపోయాడు.

అతని అవస్థ చూచిన ఖైదీకి మనస్సు ఉండబట్టలేదు.

"ఏం జేసినావయ్యా, ఈగతి పట్టింది నీకు?" అన్నాడు. ఆ స్వరంలో మిళితమైయున్న సానుభూతికి అతనిపయిన అచ్చెన్నకు గౌరవం ఏర్పడింది. అంత ఆప్యాయంగా ఇతరులు తన్ను పలుకరించడం, ఎరుగడు.

"బాబూ, నువ్వన్నా సుఖంగా నిద్రపో, నాకథింటే నువ్వు కూడా బాధపడతావు."

"అలా అనకు, అందరం కష్టాల్లో ఉన్నోళ్ళమే. మనకొచ్చిన కష్టం ఇంకోళ్లతో చెప్పుకుంటే కొంతన్నా బాధ తగ్గుద్ది' నేనూ నీలాగ బాధల్లో మునిగినోణ్ణే.

"ఐతే ఇను. నేను మిల్లులో కూలోణ్ణి. ఓరోజు ఆమిల్లులో ఒకకూలోడు పడిపోయినాడు. ఆడికాళ్ళు సెక్రంకిందడి తెగిపోయినయి. కూలోళ్ళందరం కలసి, ఆడికి వైద్యం సేయించాలని, బతికున్నంతకాలం నెల కిరవై రూపాయలు ఇత్తుండాలని యాజమాన్ని కోరాం. అతగాడిన్నేదు. ఇరవై రూపాయిలుమాత్రం ఇయ్యబోయినాడు. మేమంతా పనికట్టిపెట్టేసి కూకున్నాం. కంట్రాక్టరు సరుకు సప్లయికాలేదని మిల్లు యజమానిమీద నష్టానికి దావా తెత్తానని గొడవసేత్తానని బెదిరించాడు. దాంతో యజమానికి కంగారుచ్చుకుంది. కొత్తోళ్ళ నెట్టుకున్నాడు. నౌకరీ పోయినోళ్ళలో నేనొకణ్ణి.

"అయ్యో, పాపం."

"ఇంకేటుంది? ఎక్కడి కెళ్ళినా ఎవుడూ నౌకరి ఇయ్యడే! మిల్లోళ్ళంతా ఒకటే కదంటయ్యా."

"మరి కాలం ఎలా...

"మరి కాలం ఏటి? ఉన్నకాడికి అమ్మి బెట్టేసి తినేసినాం. కరువులో అధికమాసం అన్నట్లు మాయాడోళ్లు నీళ్ళోసుకున్నారు. తిండి సాలక జబ్బుచేసింది. పేదోళ్ళకేసి డాక్టర్లు సూత్తారా? ఇటుసూత్తే పత్తులు—అటు జబ్బు. ఇంక పాలెలాగుంటాయి సెప్పు- ఇక కుర్రోడి గోలకి సుట్టుపక్కలోళ్ల తలోమాట. ఉపకారం సేసినోళ్ళు ఒకరూ లేరు. మరే టనుకుందో మా యాడది...

"ఏం నాయనా - అలా కంటనీరెట్టుకుంటున్నావ్?"

"ఏముంది బాబా. నూతిలోకి గంతేసింది. ఆ సప్పుడిని మా బావమరిది సటాల్ని తీద్దాంగదా అని ఆడూ నూతిలోనికి గంతేసినాడు. మరాడి తలకి ఏటి తగిలిందోగాని మా గొప్ప గాయం తగిలింది. ఇద్దరూ అందలే పాణం...

"పోన్లే నాయినా.. నీకంత బాధగా ఉంటే"..

"ఇంక బాధేటి బాబా..ఒకటే బాధ"

"అయ్యో - ఎంత పాపమయ్యా" మరి నువ్వన్నా..

"నన్నేటి సెయ్యమన్నావు బాబా? అటు సంటోడికి పాలు లేవు. ఇటు బాలింతరాలికి తిండి లేదు. ఏదో రెండునూకలు తెద్దారి గదా అని ఊళ్లోకి పోయాను. కాని నాకు ముక్కెత్తటం తెలిసి సత్తెగా—కనబడినోళ్ళనల్లా అడిగేద్దారని దగ్గిరి కెళ్లేవోణ్ణి-తీరా దగ్గిరికెళ్ళేప్పటికి బడియా మేసేది.

"సంటి పిల్లాణ్ణి ఏం జేశావు?"

"మా సెల్లెలు మాకాడే ఉంది. అదే?"

"అయితే జైలు గతి ఎలా పట్టిందీ... అన్నాడు చుట్టందిస్తూ.

"బాబా ఇది మాత్రం అడక్కు.?


## నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమై యుండిన రు. 2-8-0. 3 ఒకేసారి రు. 6-8-0. మధ్యరకమై యుండిన, రు. 3-8-0, 3 సీసాలు ఒకేసారి రు. 9. పూర్తిగాయుండిన రు. 5/- 3 ఒకేసారి రు. 12/-

VIJOY LABORATORIES No 14
P. O. Manoharpur (Singhbhum)

"ఎర్రోడా! నేనూ జైయిల్లోనే ఉన్నానా?"

"ఔను అయితే చేసినపాపం చెప్పే పోద్దంటారు పెద్దలు. మొన్న ఏటి తోచక, పోనీ ఏదన్నా కూలిపని దొరుకుత్నేమో అని యీధిలోకి పోయాను. దమ్మిడీ కూలి దొరకలేదు. అలాగొత్తుంటే ఓసంటి కుర్రోడు యీధిల కుంకున్నాడు. అణ్ణిసూసి ఎత్తుకున్నాను. ఎవరూ కనబడలేదు. రెండడుగులుముందు కేసినాను ఆడిమెళ్ళో బంగారు గొలుసుంది బాబా నీకు సెప్పకేం అది సూడ్డంతోటే మనసు సెదిరింది. మెల్లగా అదికాస్త తీసేశాను.

"ఆఁ!" అన్నాడు ఖైదీ ఆశ్చర్యంతో.

"ఆ కుర్రాణ్ని భద్రంగా దింపేసి బజార్లో కెళ్ళి షావుకారుకు అమ్మ సూపాను. ఆడు నాకేసిసూసి పదిరూపాయిలు సేతిలెట్టి ఎల్లమన్నాడు. "అన్నేటయ్యా తూసి, ధరకట్టమన్నాను. "వళ్ళ వోయ్ గొడవచెయ్యకు" అన్నాడు " ఆఁయీడు మనసంగతి కనిపెట్టేర్రా అనుకుని అందినకాటికి దక్కుడనుకొని ఇంటికి బయల్దేరాను.

"ఎంతపని చేశావయ్యా - పాపం ఏంజేస్తావు- లేమి ఎంతపనైనా చేయిస్తది".

"బాబా రూపాయిలందుకున్నానేమో, ఇక ఆలోచనేటి? బజారంతా కొనెయ్యాలనుకున్నాననుకో, మా సెల్లికి కోక. నాకు పంచగుడ్డ - మా కుర్రోడికి పాలబుడ్డి-అన్నీ బేరమాడేశాను. అయితే ఏవీ కొనలేదులే. మన కెందుకీ బాధ ఆ రూపాయలు సెల్లికిత్తే అదే సూసుకుంటదనుకుని తిన్నగింటికి పోయాను. గపెపల అడు గెట్టాను. సూడ్డునుగదా అంతా సెత్తురే. ఒళ్ళు జల్లుమంది. మా మేనకోడలు కుర్రది "అమ్మ ఆచుపత్రిలి కెల్లింది" అంది. అన్నా! కుర్రోడికేటో అయిపోయిందనుకొని అలాగే పరుగెత్తాను-

"ఏటయింది కుర్రోడికి"

"మా కుర్రోడు మా సెల్లెలు సంకలో ఉన్నాడు-పక్కనే మంచం. దానిమీద ఇంకో కుర్రోడు. అప్పుడే కట్లు కట్టారు, ఏటయిందని కంగారుగా మా కుర్రోడు ఒళ్ళు తడుముతుంటే "అన్నె మన కుర్రోడుకేటీ అవలేదన్నాది. అదిగో సూడు" అంటూ మంచం మీద కుర్రోణ్ని సూపించి పాపం ఎవరి కుర్రోడో? ఆ తల్లి ఎలాఒదలేసిందోగాని, మన యీధిల ఏడుత్తా ఒక్కడూ నడుత్తా ఉంటే దూడ తొక్కేసింది పాపం అంది. మరికాస్త దగ్గరకెళ్లి సూశానుగదా! బాబా నా ఒళ్ళు పట్లు తప్పిపోయింది.

"ఏఁ"

"ఆ కుర్రోడు నేనెత్తుకున్న కుర్రోడే!

"అన్నన్న! ఆఁ!"

"నాకు మరేటీ తోచలేదు. ఛీ ఎదవపని సేశాన్రా అనుకున్నా. ఎంటనే ఆ షావుకారు కొట్టుకెళ్ళా". . అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్నాడు జెయిలు తలుపులు తెరుచుకున్నాయి "లెండి పదండి" అంటూ వార్డర్లు బయటకు రమ్మన్నారు. అంతా సందడి

"ఓహో తెల్లారిపోయిందయ్యో" అన్నారు ఇద్దరూ ఒక్కసారే.

"గుడ్ మార్నింగ్ డాక్టర్!" అంటూ మూర్తి "మా అబ్బాయికి ప్రాణదానం చేశారు" అన్నాడు కృతజ్ఞత తెలుపుతూ.

"క్షమించాలి మూర్తిగారూ, ప్రాణాదానం చేసింది నేను కాదు. సమయం మించిపోకుండా మీ అబ్బాయిని ఆస్పత్రికి చేర్చిన ఆ స్త్రీకే చెందుతుంది, యీ గౌరవం."

డాక్టరు అన్నమాటకు మూర్తి భార్యకు పట్టరాని కోపం వచ్చింది. అసలాముండ అన్నేగా ఇంతమట్టుకు తెచ్చిపెట్టింది. అంది భర్తవంక చూస్తూ.

"సెలవు" అంటూ కారెక్కాడు డాక్టరు.

"నువ్వన్నది నిజమే. కాని అన్న తాను చేసిన అపరాధానికి ఆరు మాసాల శిక్ష పొందాడుగా"

"ఆ వెధవకు నన్నడుగుతే ఆ శిక్ష చాలదు"

"మరి వాడి చెల్లెలు నీబిడ్డ ప్రాణం కాపాడిందికదు? పద పాపం ఒక్కసారి చూచి వద్దాం" అంటూ ఇద్దరూ ప్రయాణమయ్యారు

మూర్తి భార్యతో సహా అచ్చెన్న ఇంటికి చేరారు. తెంపులేనిజనం. అందరి మొహాలు కళాహీనం అయివున్నాయి. మధ్య అచ్చెన్న చెల్లెలు ఆ ప్రక్కన ఒక చంటిబిడ్డడు. ఆరు సం॥రముల బాలిక. ఈ ప్రపంచాన్నే విడచి ధరిత్రిపై సుఖనిద్రను పొందుతున్నారు.

